# ఏర్పేడు కథ కంచికేనా?!

- కేసు మూసివేతకు రంగం సిద్ధం
- నాలుగు నెలలైనా సాగని స్థితి
- ఎఫ్‌ఐఆర్‌లో ఒక్కరి పేరుంటే ఒట్టు
- కళ్లముందే తిరుగుతున్న కీలక నిందితులు
- ఇసుక మాఫియాకు అండగా సర్కారు



బాధితులను బయటే నిలబెట్టి మాట్లాడుతున్న పోలీసులు

ప్రజాశక్తి - తిరుపతి ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఏర్పేడు ఘటన జరిగి నూరు రోజులు దాటింది. ఆ ఘటన 16 మందిని పొట్టన పెట్టుకుంది. 23 మందిని శాశ్వత వికలాంగులను చేసింది.. ప్రధాన కారకులైన ఇసుక మాఫియా కీలక నిందితులు కళ్ల ముందే తిరుగుతున్నా అరెస్టు చేయలేదు.. ఘటన జరిగి మూడు నెలలు దాటినా ఇంతవరకూ ఎఫ్‌ఐఆర్‌లో చనిపోయిన వారి పేర్లు గానీ, గాయపడిన వారి పేర్లు గానీ లేవు.. ఎఫ్‌ఐఆర్‌లో పేరు లేకపోవడంతో ఇన్స్యూరెన్సు చేయించుకున్న వారికి అందాల్సిన సాయం అందలేదు. కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే ఇసుక మాఫియాకు సర్కారు అండగా నిలిచిందని ప్రతిపక్షాలూ, బాధిత కుటుంబీకులూ, ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### ఏప్రిల్ 21.. మరచిపోలేని రోజు

ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలని, భూగర్భ జలాలను పరిరక్షించాలని గత ఏప్రిల్ 21న మునగనపాళ్యం రైతులు చిత్తూరు జిల్లా ఏర్పేడు మండల పోలీసు స్టేషన్‌లో ఉన్న అర్బన్ ఎస్‌పి జయలక్ష్మికి విన్నవించుకునేందుకు వచ్చారు. తమపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని, పోలీసులే రక్షించాలని రైతులు ఎస్‌పికి మొరపెట్టుకున్నారు. ఇది సివిల్ మ్యాటరనీ, రెవెన్యూ వాళ్ల ద్వారా పరిష్కరించుకోవాలనీ ఎస్‌పి సమాధానం చెప్పారు. సిఐ సాయినాథ్, ఎస్‌ఐ రామకృష్ణ రైతులను లోనికి పిలవకుండా బయటే నిల్చోబెట్టి గంటకు పైగా మాట్లాడారు. ఎండగా ఉంది లోనికి వెళ్లి మాట్లాడుకుందామన్నా పట్టించుకోలేదు. ఇంతలో మృత్యు రూపంలో లారీ దూసుకొచ్చింది. అన్నదాతలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 16 మంది మృతి చెందారు. 23 మంది శాశ్వత వికలాంగులయ్యారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనమై అప్పట్లో ఇసుక మాఫియాను ఒక్క కుదుపు కుదిపింది.

### కేసు మూసివేతకు ప్రయత్నం

ఇసుక మాఫియా కీలక నిందితులంతా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో టిడిపి అనుచరగణమే. వీరిపై బెయిలబుల్ కేసులు పెట్టాలంటే ఘటనలో చనిపోయిన వారి పేర్లు గానీ, గాయపడిన వారి పేర్లు గానీ ఉద్దేశపూర్వకంగానే నమోదు చేయలేదు. ఇసుక మాఫియాలో ఎంతటి వ్యక్తినైనా వదిలేది లేదంటూ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ పరామర్శించడానికి వచ్చి ప్రగల్భాలు పలికారు. ఆచరణలో మాత్రం కీలక నిందితులైన ధనంజయులు నాయుడు, చిరంజీవులు నాయుడు, నాగరాజు నాయుడు విదేశాలకు వెళ్లి కొన్నాళ్లు తలదాచుకుని, తిరిగొచ్చి కళ్లెదుటే తిరుగుతున్నా అరెస్టు చేయలేదు. ప్రభుత్వమే వారిని కాపాడే ప్రయత్నం చేస్తోందని సర్వత్రా వినవస్తోంది.

### ఐపిసి 41, 42 సెక్షన్ల కింద కేసు నమోదు

ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని పోలీసులు మాఫియా డాన్‌లపై ఐపిసి 41, 42 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. లారీ ఘటనకు ఇసుక మాఫియానే కారణమని ప్రతిపక్షాలు, బాధితులు నెత్తీనోరూ కొట్టుకున్నా వారిపై కేసులు నమోదు చేయలేదు. ఇసుకను తరలిస్తున్నారని 33 మందిపైన అక్రమంగా కేసులు పెట్టారు.

వీరిలో కీలకంగా ధనంజయులు నాయుడు, చిరంజీవులు నాయుడు, నాగరాజు నాయుడు ప్రధానంగా ఉన్నారు. చిన్నాచితక ఇసుక వ్యాపారం చేసే 13 మందిని మాత్రమే పోలీసులు అప్పట్లో అరెస్టు చూపారు. మిగిలిన 20 మందిని గుర్తించి వంద రోజులవుతున్నా అరెస్టు చేయకపోవడం శోచనీయం. ఈ ఘటనకు సంబంధించి లారీ యజమాని, డ్రైవర్, క్లీనర్లను అరెస్టు చేయడంతోపాటు, రెండునెలల పాటు వారికి బెయిల్ దొరకలేదు.

### శాశ్వత వికలాంగులకు అందని ఇన్స్యూరెన్స్

ఏర్పేడు ఘటనలో ఓ జర్నలిస్టుతోపాటు 16 మంది మృతి చెందారు. 23 మంది తీవ్రంగా గాయపడి శాశ్వత వికలాంగులయ్యారు. మృతులకు ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియో అందింది. టిడిపి సభ్యత్వం కలిగి ఉన్నోళ్లకు మరో రెండు లక్షలు ఇచ్చారు. గాయపడిన వారికి రెండుసార్లుగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.లక్ష మొత్తాన్ని అందించి చేతులు దులుపుకున్నారు. విశాలాంధ్ర విలేకరి వెంకటేష్‌కు ఇంతవరకూ సాయమందలేదు. ఆంధ్రప్రభ రిపోర్టర్ హరిబాబుకు వైద్యఖర్చులు రూ.ఐదు లక్షలుకాగా, ప్రభుత్వం కేవలం రూ.రెండున్నర లక్షలే అందించింది. బొందల దినేష్ యాదవ్, దేశమూర్తి, సావిత్రి, మోతుపల్లి గజేంద్ర నాయుడు, రావూరి మునిరత్నం నాయుడు, సుబ్బమ్మ ఇప్పటికీ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూనే ఉన్నారు. 20 మంది వరకూ ఇన్స్యూరెన్స్ (చంద్రన్న బీమా) చేయించుకున్నారు. అయితే ఎఫ్‌ఐఆర్‌లో మృతుల పేర్లుగానీ, క్షతగాత్రుల పేర్లు గానీ లేకపోవడంతో రావాల్సిన రూ.ఐదు లక్షల సాయం ఇప్పటికీ అందలేదు.



ఘటనకు ముందు అర్బన్ ఎస్‌పితో మాట్లాడుతున్న బాధితురాలు



ఏప్రిల్ 21న ప్రమాదానికి కారణమైన మృత్యు లారీ



ఘటన జరిగిన ముందు రోజు ఇసుకను తవ్వకుండా అడ్డుకుంటున్న మునగలపాళెం మహిళలు

### ఎఫ్‌ఐఆర్‌లో ఎవరి పేరు లేదు



ఏర్పేడు పోలీస్టు స్టేషన్ వద్ద రైతులు ఎస్‌పికి వినతిపత్రం ఇచ్చే వార్త కవరేజి కోసం ఆంధ్రజ్యోతి విలేకరి బాలమురళి, విశాలాంధ్ర విలేకరి వెంకటేష్, నేనూ వెళ్లాము. ఆ ఘటనలో పూర్తిగా గాయపడిన బాలమురళి మృతి చెందారు. నాకు బర్రెముకలు విరిగాయి. విద్యుత్ షాక్‌తో లివర్ దెబ్బతింది. చెన్నయ్ అపోలో ఆస్పత్రిలో 11 రోజులు చికిత్స తీసుకున్నా. రూ.ఐదు లక్షలు ఖర్చయ్యింది. ప్రభుత్వం రూ.రెండున్నర లక్షలే అందించింది. ఎఫ్‌ఐఆర్‌లో మా పేర్లు లేకపోవడంతో ఇన్స్యూరెన్స్ వారు మాకు ఇవ్వాల్సిన ఐదు లక్షలు ఇవ్వలేమని చెబుతున్నారు. పోలీసులు కావాలనే ఇసుక మాఫియాను రక్షించేందుకు మా పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో చేర్చలేదు.

- హరిబాబు, ఆంధ్రప్రభ విలేకరి

### పైసా సాయం అందలేదు

మొత్తం 23 మంది తీవ్రంగా గాయపడితే 20 మందికి మాత్రమే అరకొ రగా సాయం అందిం చారు. నాకు కాలూ చేయి విరిగింది. ఇంతవరకూ ఎటువంటి సాయం అందలేదు. మంత్రికి స్వయంగా చెప్పినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. ఇసుక మాఫియా డాన్‌లను రక్షించేందుకు టిడిపి ప్రభుత్వమే పోలీసులపై వత్తిడి తెచ్చి కేసు నీరుగారేలా చేస్తోంది.

- వెంకటేష్, విశాలాంధ్ర విలేకరి

### పది రోజుల్లో ఛార్జిషీట్



పది రోజుల్లో ఛార్జిషీట్ వేస్తాం. కేసు పూర్వపరా లను పరిశీలించి ఛార్జిషీటు వేయా లని అనుకున్నాం. ఇసుక అక్రమ రవాణా చేసినందుకు కేసులను బనాయించాం. 13 మందిని అరెస్టు చేశాం. ఈ అక్రమ రవాణాలో కీలకంగా ఉన్న ధనంజయులు నాయుడును 10వ తేదీ లోపు లొంగిపోవాలని హెచ్చరించాం.

- నంజుండప్ప, రేణిగుంట డిఎస్‌పి

### ప్రభుత్వం కాపాడుతోంది



ఏర్పేడు ఘటనకు సంబంధించి 90 రోజుల్లో కేసు పెట్టి నిందితులను కోర్టులో హాజరు పరచాల్సి ఉంది. అయితే మూడు నెలలు దాటినా నిందితుల పైన కేసు నమోదు చేయకపోవడం చూస్తుంటే ప్రభు త్వమే ఇసుక మాఫియాను రక్షిస్తోంది. ఎఫ్‌ఐఆర్‌లో ఒక్కరి పేరు కూడా చేర్చకపోవడం చూస్తుంటే ఈ ఘటనలో బాధితులను ప్రభుత్వం ఎంత చులకనగా చూస్తోందో అర్థమవుతోంది.

- ఎ.పుల్లయ్య, రైతుసంఘం జిల్లాకార్యదర్శి

# బాబు అబద్ధాల టేప్ రికార్డర్

- బాబును ఉరితీసినా తప్పులేదు ఎయిర్‌పోర్టు, ఫుడ్‌పార్కు, స్మార్‌సిటీ ఏమయ్యాయి?
- టిడిపి నేతలు రూ.ఐదేసి వేలు ఇస్తూ ఓటర్లతో ప్రమాణాలు చేయించుకుంటున్నారు
- ప్రతిపక్షనేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి



నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల క్రైం

'నంద్యాలలో ఉప ఎన్నికల్లో ఓటరుకు రూ.5 వేలు చొప్పున ఇచ్చి ఓటు వేయాలని టిడిపి నాయకులు ప్రమాణం చేయించుకుంటున్నారు. ముఖ్యమంత్రి అబద్ధాల టేప్ రికార్డు ఆన్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు' అని వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్రంగా విమర్శించారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని చాబోలు గ్రామంలో గురువారం జగన్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేబినెట్ మొత్తం నంద్యాలలో తిష్ట వేసిందన్నారు. 'ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసాలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును ఉరితీసినా తప్పులేదని మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలకు తెరదీశారు. 'ఎన్నికల ముందు హామీలు ఇచ్చి తప్పితే తప్పు కాదా? మాట తప్పినందుకు ఉరిశిక్ష విధించాలంటే నా దిష్టిబొమ్మను కాల్చారు.' అని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైసిపి నేతలను టిడిపిలో చేర్చుకోవడానికి బుజ్జగింపులు, బేరసారాలు చేస్తున్నారని విమర్శించారు. 2014 ఆగస్టు 15న జిల్లాకు ఇచ్చిన వాగ్దానాలు అమలు కాలేదని తెలిపారు. మద్యం నుంచి ఇసుక వరకూ, గుడి భూములుసహా బాబు దోచుకుంటూ రూ.మూడున్నర లక్షల కోట్లు సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. జాబు రావాలంటే బాబు రావాలని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు అధికారంలోకి రాగానే ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారన్నారు. అధికారం కోసం రుణమాఫీ పేరుతో మోసం చేశారని విమర్శించారు.

చంద్రబాబుకు ఎన్నికల కోసమే నంద్యాల అభివృద్ధి గుర్తుకు వచ్చిందన్నారు. కర్నూలు రైల్వే మరమ్మతుల ఫ్యాక్టరీ, మైనింగ్ స్కూల్, ఎయిర్‌పోర్టు, ఫుడ్‌పార్క్, కర్నూలుకు స్మార్ట్‌సిటీ, ట్రిపుల్‌ఐటి, హైదరాబాద్, బెంగళూరు తరహా పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు గతంలో హామీలిచ్చారని తెలిపారు. వీటిని ఎందుకు నెరవేర్చలేదని ప్రజలు ఆయన్ను నిలదీయాలని పిలుపునిచ్చారు. వైసిపి కులమతాలకు అతీతంగా అందరికీ అండగా ఉంటుందన్నారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జగన్‌తోపాటు వైసిపి అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పిపి.నాగిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, ప్రముఖ న్యాయవాది ఎం.విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణ సిద్ధం

## వ్యవసాయ శాఖ డైరెక్టర్ హరిజవర్‌లాల్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో 120 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆగస్టు 15 నుంచి ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణను అమలు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ డైరెక్టర్ హరిజవహర్‌లాల్ పేర్కొన్నారు. గురువారం గుంటూరు చుట్టుగుంటలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 42 లక్షల హెక్టార్ల విస్తీర్ణం లక్ష్యం కాగా ఇప్పటి వరకూ 20.20లక్షల హెక్టార్లలో పంటలు వేశారన్నారు. గతేడాది ఇదే సమయంతో పోల్చితే ఈ ఏడాది ఇప్పటి వరకూ ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వంద శాతం పంటలు వేశారని, అనంతపురంలో 44 శాతం, నెల్లూరు 50 శాతం, విజయనగరంలో 63 శాతం, ప్రకాశంలో 75 శాతం, విశాఖ 60 శాతం మాత్రమే పంటలేశారని తెలిపారు. ఆయా జిల్లాల్లో సరిపడా వర్షపాతం నమోదు కానందునే విస్తీర్ణం పెరగలేదని స్పష్టం చేశారు. శాస్త్రవేత్తల సూచనల మేరకు అలసంద, ఉలవలు, కంద, మినుములు, జొన్న, సజ్జ, రాగుల్ని ప్రత్యామ్నాయ పంటలుగా ప్రతిపాదిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించామన్నారు. కౌలు రైతులకు సంబంధించి ఎల్ఇసి కార్డులకు రూ.383 కోట్లు, సిఒసి కార్డులపై రూ.130 కోట్లు, రైతు మిత్ర గ్రూపులకు రూ.221 కోట్లు, జెఎల్‌జి గ్రూపులకు రూ.108 కోట్లు మొత్తం రూ.843 కోట్లు రుణాలు అందచేశామన్నారు. గతేడాది ఖరీఫ్, రబీ అన్ని కలిపి రూ.300 కోట్లే రుణాలు అందాయని పేర్కొన్నారు.

**తిరుపతి తారకరామ స్టేడియంలో ఈనెల 15న జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో గురువారం విద్యార్థినులు గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాల రిహార్సల్స్ నిర్వహించారు. కళాశాలల, పాఠశాలల విద్యార్థినులు డ్యాన్స్, యోగా ప్రాక్టీస్ చేశారు. ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

**PUBLIC NOTICE**

This is to inform subscribers of – **(1)** GTPL Hathway Ltd., along with its JV Entity namely, GTPL Kolkata Cable & Broadband Pariseva Ltd., and **(2)** DL GTPL Cabnet Pvt. Ltd. (collectively "**MSO**"), that signals of some or all of the channels (namely, CNBC TV18, CNBC Awaaz, CNN News18, News18 India, CNBC Bajaar, CNBC TV18 Prime HD, News18 Kerala, News18 Tamil Nadu, News18 Assam/North East, History Channel, FYITV18, History Channel(HD), IBN Lokmat, Colors, MTV, MTV Indies, Rishtey, Nick, Vh1, Sonic, Comedy Central, Nick Jr./Teen Nick, Colors Infinity, MTV Beats, Rishtey Cineplex, Colors Super, Colors HD, MTV Indies, Colors Infinity HD, Comedy Central, Vh1, Nick HD+, Colors Marathi HD, Colors Bangla HD, Colors Kannada HD, MTV Beats HD, MTV HD+, Cineplex HD, Colors Gujarati, Colors Marathi, Colors Bangla, Colors Kannada, Colors Oriya, ETV Uttar Pradesh Uttaranchal, ETV MP Chhattisgarh, ETV Rajasthan, ETV Urdu, ETV Bihar Jharkhand, ETV News Kannada, ETV News Bangla, ETV Haryana/ Himachal Pradesh, ETV News Gujarati and ETV News Odia) are likely to be disconnected after three weeks' to MSO on one or more amongst the following ground(s), namely – **(a)** retransmission of signals in unauthorized areas, **(b)** retransmission of analog signals in DAS areas, **(c)** failure to provide monthly Subscriber Reports, **(d)** failure to allow to conduct audit of its Systems, and **(e)** non-payment of dues. All areas catered by the aforesaid MSO are likely to be affected.

**Issued in public interest for and on behalf of TV18 Broadcast Limited**
**By:** IndiaCast Media Distribution Private Limited
703, 7th Floor, HDIL-Kaledonia, Opposite Vijay Nagar, Sahar Road, Andheri (East), Mumbai – 400 069

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

**Laurus Labs Limited**

**Regd.Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com
**(CIN: L24239AP2005PLC047518)**

Extract of Unaudited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter ended June 30, 2017 prepared in compliance with Indian Accounting Standards

(₹ in millions)

| SL. No. | Particulars | Quarter ended | | | Year ended |
|---|---|---|---|---|---|
| | | 30-Jun-2017 | 31-Mar-2017 | 30-Jun-2016 | 31-Mar-2017 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) |
| 1 | Total Income from Operations | 4,912.22 | 4,799.18 | 4,164.91 | 19,315.49 |
| 2 | Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items) | 551.74 | 806.22 | 346.47 | 2,351.95 |
| 3 | Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items) | 551.74 | 806.22 | 346.47 | 2,351.95 |
| 4 | Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) | 389.05 | 713.33 | 256.43 | 1,902.76 |
| 5 | Total Comprehensive Income for the period | 386.08 | 713.23 | 253.14 | 1,897.57 |
| 6 | Equity Share Capital | 1,057.56 | 1,057.56 | 157.67 | 1,057.56 |
| 7 | Reserves (Excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year | | | | 12,246.92 |
| 8 | Earnings Per Share (of ₹ 10/- each) | | | | |
| | 1. Basic : ₹ * | 3.68 | 6.75 | 3.73 | 20.78 |
| | 2. Diluted : ₹ * | 3.66 | 6.71 | 2.59 | 18.79 |

* Not annualised for quarter ended

**Notes :**

1. Additional information on standalone financial results for the quarter ended June 30, 2017

(₹ in millions)

| SL. No. | Particulars | Quarter ended | | | Year ended |
|---|---|---|---|---|---|
| | | 30-Jun-2017 | 31-Mar-2017 | 30-Jun-2016 | 31-Mar-2017 |
| | | (Unaudited) | (Audited) | (Unaudited) | (Audited) |
| 1 | Total Income from Operations | 4,854.92 | 4,735.19 | 4,147.43 | 19,183.17 |
| 2 | Profit before tax | 589.47 | 861.41 | 379.65 | 2,476.26 |
| 3 | Profit after tax | 426.43 | 743.13 | 300.06 | 2,025.65 |
| 4 | Total Comprehensive Income for the period | 423.48 | 741.81 | 296.47 | 2,019.16 |

2. The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com
3. The unaudited financial results have been reviewed by the Audit Committee of the Board and approved by the Board of Directors of the Company at their respective meetings held on August 10, 2017.

By order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date : August 10, 2017

**Dr. Satyanarayana Chava**
Whole Time Director & Chief Executive Officer